
# రంగుల వల

డాక్టర్ ప్రసాద్ కల్లూరి



''సెక్రటరీ, నేను తరుణ్‌ని మాట్లాడుతున్నాను. ఓ గంటదాకా నన్ను ఎట్టి పరిస్థితుల లోనూ డిస్టర్బ్ చేయొద్దు. చాలా ముఖ్యమైన పని వుంది. సరేనా''

అటువైపునుంచి హుందాగా వినిపించింది, యం.డి. స్వరం.

''అలాగే సార్'' వినయంగా ఇంటర్‌కమ్‌లో బదులిచ్చింది, సెక్రటరీ ఇందుమతి.

ఆమెకే కాదు, ఆఫీస్‌లో స్టాఫ్ అందరికీ తరుణ్ అంటే గౌరవం. అందుకు కారణం, నలభై లోపే అత్యంత పాపులర్ కంపెనీలో యం.డి. స్థాయికి, కేవలం తన ప్రతిభతో ఎదగడం.

అతనికి తగిన యిల్లాలు తన్మయి. ఎ లవింగ్ హవుస్ వైఫ్. వెరీ రెస్పాన్సిబుల్. వారికి ముద్దులొలికే కొడుకు తేజస్వి. టెన్త్ క్లాస్. ఎప్పుడూ మొదటి రెండు స్థానాల్లోనే వుంటూ, తండ్రికి తగ్గ కొడుకనిపించుకున్నాడు.

ఏమాత్రం అవకాశం దొరికినా స్టాఫంతా తరుణ్ ఫ్యామిలీ గురించి చర్చించుకుంటారు. వారిదో స్వీట్ లిటిల్ ఫ్యామిలీ.

ఇదిలా వుంటే, ఆరోజు సాయంత్రానికి డిస్పాచ్ చేయాల్సిన ముఖ్యమైన డాక్యుమెంట్స్ ప్రిపేర్ చేయడంలో మునిగిపోయాడు తరుణ్.

మధ్యాహ్నం రెండు గంటలయింది. అందరూ లంచ్ బాక్సులు తీసుకుని రెస్ట్ రూమ్ వైపు కదిలిపోయారు.

ఇందుమతి ధైర్యంచేసి తరుణ్ నంబర్ డయల్ చేసింది. ఇంటర్కమ్ లిఫ్ట్ చేయగానే ''సారీ టు డిస్టర్బ్ యు సర్. మీ లంచ్ గురించి గుర్తు చేద్దామని రింగ్ చేశాను'' అంది, భయం భయంగా.

''ఇట్స్ ఓ.కే. నా వర్క్ కూడా పూర్తి అయింది. బాయ్‌ని పంపండి. లంచ్ అరేంజ్ చేస్తాడు'' అన్నాడు తరుణ్.

భోజనం పూర్తిచేసి, సీట్‌లో వెనక్కి వాలాడు తరుణ్ రిలాక్సింగా. అంతలో మ్రోగింది ఇంటర్



## సిడ్నీలో వడ్డీకాసులవాడు

ఇక్కడ కనిపించే దేవాలయం హిందూ దేవాలయమే అయినా ఆస్ట్రేలియాలో వుండటమే ఆశ్చర్యం. ఇటీవల కాలంలో ఆస్ట్రేలియాకు వెళ్లే భారతీయుల సంఖ్య ఎక్కువైంది. అక్కడ స్థిర నివాసమేర్పరుచుకున్నవారూ ఎక్కువగానే వున్నారు. వీరందరూ కలిసి ఓ వేంకటేశ్వర గుడిని కట్టించుకున్నారు. సిడ్నీలో నిర్మించిన ఈ గుడి అక్కడ వున్న భారతీయులకు రెండో తిరుపతిగా పూజలందుకుంటోంది. అంతేకాదు, హిందువులంతా కలిసి 'హిందూ కౌన్సిల్ ఆఫ్ ఆస్ట్రేలియా' అనే సంఘాన్ని కూడా ఏర్పరచుకుని మందిరాల అభివృద్ధికి పాటుపడుతున్నారు. వడ్డికాసులవాడు సిడ్నీలో ప్రత్యక్షమయ్యాడు.

కమ్. లిఫ్ట్ చేశాడు, బద్ధకంగా.

''సార్ నేను ఇందుమతిని. మీకు రాఘవ రిసార్ట్స్ నుంచి ఫోన్. రీజనల్ మేనేజర్ గారు లైన్‌లో వున్నారు'' అంటూ కనెక్ట్ చేసింది.

''హలో! గుడ్ ఆఫ్టర్‌నూన్ సర్. దిసీజ్ ఆర్.ఆర్. మృదంగం. రాఘవ రిసార్ట్స్ ఆర్.యం. హోప్ అయామ్ నాట్ డిస్టర్బింగ్ యు'' అటువైపు నుంచి వినయంతో కూడిన కంఠం.

మర్యాదకోసం తరుణ్

''నో! నాట్ ఎటాల్. చెప్పండి'' అన్నాడు, తప్పదన్నట్టు.

''ఏం లేదు సార్. మేము క్రొత్తగా వెంచర్ లాంచ్ చేస్తున్నాము. ఈ వెంచర్ గన్నవరం ఎయిర్‌పోర్టుకి జస్ట్ రెండు కిలోమీటర్ల దూరంలో. ఈ సందర్భంలో విజయవాడ సిటీలో 'సెల్ఫ్ మేడ్ మెన్'ని సెలెక్ట్ చేసి, కుటుంబ సమేతంగా డి.వి.మేనర్‌లో ట్రీట్ అరేంజ్ చేశాము. మా లాంచింగ్‌తోపాటు, మీ వంటి సక్సెస్‌ఫుల్ పీపుల్‌ని అభినందించడానికి, మాకు మీరు అవకాశం ఇస్తారని భావిస్తాను'' అటువైపు నుంచి అభ్యర్థన.

ఎంత మాడస్ట్‌గా వుందామన్నా, ఎంతో కొంత గర్వంగా ఫీలయ్యాడు తరుణ్.

''మీరు చేస్తున్న పనికి అభినందిస్తున్నాను. కాని, నేనసలే చాలా బిజీ'' అనేలోపే

''అందుకే ఆదివారం అరేంజ్ చేశాము. అది కూడా డిన్నర్. అయ్యాక, ఎంచక్కా వెళ్లి రెస్ట్ తీసుకోవచ్చు'' అన్నాడు, మృదంగం.

మొత్తంమీద కన్విన్స్ అయ్యాడు తరుణ్.

''ఓ.కే. మిస్టర్ మృదంగం. మేము వస్తున్నాం'' అన్నాడు.

''థాంక్యూ సర్. గుడ్ డే'' అంటూ ఫోన్ పెట్టేశాడు, ఆర్.ఆర్. మృదంగం, అవతలివైపు.

తన పనిలో మునిగిపోయాడు తరుణ్.

ఆ రాత్రి డిన్నర్ దగ్గర తన్మయికి విషయం తెలిపాడు తరుణ్.

ఎంతో పొంగిపోయింది. ఇంత సిటీలో తన భర్త అతి ముఖ్యులలో ఒకడన్న భావన ఆమెకు ఎంతో ఆనందాన్నిచ్చింది.

''కంగ్రాట్స్! మీరు ఇన్ని సంవత్సరాలు చేసిన కృషిని ఈనాటికి గుర్తించి, ఓ మంచి గ్రూప్ ఫెలిసిటేట్ చేయడం ఎంతో సంతోషకరం. వుయార్ సో హేపీ'' అంది తన్మయి.

తేజస్వి కూడా శృతి కలిపాడు.

ఆదివారం రానే వచ్చింది.

కాన్ఫరెన్స్ హాల్ అతిథులతో నిండిపోయింది. మృదంగం స్వయంగా అందర్నీ ఆహ్వానించి, వారికి కేటాయించిన టేబుల్స్ వద్దకు డైరెక్ట్ చేస్తున్నాడు. దాదాపు పాతికమంది దాకా వారివారి కుటుంబాలతో కలిసి చేరిన పార్టీ అది. పరస్పర పరిచయాలు అయ్యాక, అసలు విషయానికి వచ్చాడు ఆర్.ఆర్. మృదంగం.

''గార్జియస్''గా అలంకరించిన డయాస్ మీదికి సతీసమేతంగా అతిథుల్ని అందరినీ వరుసగా పిలిచి, ఫెలిసిటేట్ చేశారు. ప్రత్యేకంగా శ్రీమతులకు 'తనిష్క్' వారి పాతికవేలు విలువచేసే నెక్లెస్ బహూకరించారు.

ఇంకేముంది, జనాలు ఫ్లాట్ అయ్యారు.

అతిథులంతా ఈ 'హ్యాంగ్ ఓవర్'లో వుండగానే ప్రతి టేబుల్ దగ్గరకు వచ్చి చేరారు, ఇద్దరు చొప్పున ఎగ్జిక్యూటివ్‌లు పళ్లికిలిస్తూ.

గొంతు సవరించుకుని మైక్‌లో అనౌన్స్ చేశాడు మృదంగం,

''లేడీస్ అండ్ జెంటిల్మెన్,

ఇప్పటివరకూ 'మెమరబుల్ ఫెలిసిటేషన్', షడ్రుచులతో డిన్నర్ ఎంజాయ్ చేశారనుకుంటాను.

ఇప్పుడు మీరు మీ టేబుల్స్ దగ్గర కూర్చుంటే, మా ఎగ్జిక్యూటివ్స్ కొన్ని విషయాలు తెలియజేస్తారు. ప్లీజ్ కోపరేట్ విత్ అజ్'' అన్నాడు హుందాగా,

కాదనడానికి ఏ కారణం కనిపించలేదు,

అందరిలాగే తరుణ్, తన్మయి కూడా తమ టేబుల్ దగ్గర కూర్చుని, ఆసక్తిగా వినసాగారు. తేజస్వి తప్పదన్నట్లు వింటూ కూర్చున్నాడు.

''సార్! మీకు తెలుసు మా వెంచర్ గురించి. ప్రెస్టీజియస్ వన్. ఇలాంటి లొకేషన్ మీకు దొరకదంటే నమ్మండి. అది కూడా ఎయిర్‌పోర్ట్‌కు ఇంత దగ్గరగా...'' అన్నాడు ఆ మేల్ మెంబర్.

అంతలో అందుకుంది, అందమైన ఆడ ఎగ్జిక్యూటివ్.

''తరుణ్ గారూ, మీరూ మేడమ్ మేడ్ ఫర్ ఈచ్ అదర్. అలాగే మా వెంచర్‌లో ఓ ప్లాట్ కొని ఆవిడకు గిఫ్ట్‌గా ఇవ్వండి. మీ లెవల్‌కు అదే సరైనది'' అంది.

ఈ మాట పూర్తవడం ఆలస్యం, తన్మయి తరుణ్‌ని పక్కకి లాక్కెళ్లింది. పది నిముషాల చర్చ.

అంతే, టేబుల్ దగ్గరకు వచ్చి కూర్చున్నారు ఇద్దరూ.

''చిన్నవిషయం. మేము ఈరోజు ప్రిపేర్డ్‌గా రాలేదు. ఎంతవరకూ టైం వుంది, ఈ వెంచర్‌లో చేరడానికి'' అన్నాడు తరుణ్.

''నో ప్రాబ్లం. మేం క్రెడిట్ కార్డ్ కూడా యాక్సెప్ట్ చేస్తాం'' అంటూ పళ్లికిలించారు ఒక్కసారిగా ఇద్దరు ఎగ్జిక్యూటివ్స్.

గత్యంతరం లేక తమెంతో పదిలంగా చూసుకునే 'అమెరికన్ ఎక్స్‌ప్రెస్' కార్డును తీసి, ఫార్మల్ ప్రొసీజర్ పూర్తిచేశారు, తరుణ్ దంపతులు.

రాత్రి బయటపడేసరికి, పది గంటలయింది. కార్లో వస్తూ అన్నాడు తరుణ్ తన్మయితో,

''కాదోయ్, మనం కొంచెం ఆలోచించి ఈ వెంచర్‌లో దిగాల్సిందేమో'' అన్నాడు.

కారు వెనక సీట్లో వెనక్కి వాలి, కునికిపాట్లు పడుతున్నాడు తేజస్వి.

అప్పటివరకూ తన మెడలోని తనిష్క్ నెక్లెస్ తడిమి చూసుకుంటూ మురిసిపోతున్న తన్మయి, చివ్వున తలెత్తి సీరియస్‌గా చూసింది.

''మీకన్నీ అనుమానాలే. దిసీజ్ ఏ గ్రేట్ ఆఫర్. బి

హేపీ'' అన్నది.

సీన్ అర్థం కావడంతో కామ్‌గా వుండిపోయాడు తరుణ్.

జేబులోని అమెరికన్ ఎక్స్‌ప్రెస్ కార్డ్ అతనివైపు జాలిగా చూసింది.

పది రోజులు గడిచాయి.

పదకొండో రోజు కొరియర్‌లో వచ్చింది ఒక బరువైన కవర్, రాఘవ రిసార్ట్స్ వారి దగ్గర నుంచి.

తెరిచి చూశాడు. వెంటనే మూర్ఛ వచ్చినంత పని అయ్యింది.

అందులో సారాంశం...

ప్లాట్ రిజిస్ట్రేషన్ నిమిత్తం, రెండు లక్షల అడ్వాన్స్ వారం రోజుల్లో కట్టాలని. నెల తర్వాత బ్యాలన్స్ కట్టి డాక్యుమెంట్స్ తీసుకోవచ్చని.

తరుణ్‌కి తల తిరిగిపోయింది.

అసలే మార్చి నెల. యాన్యువల్ ఐ.టి. రిటర్న్స్ సబ్మిట్ చేయాలి. ఆ పనులలోనే డబ్బు సర్దుబాటు కాక సతమతమవుతున్నాడు.

పులిమీద పుట్రలా రెండు లక్షల బ్యాండు. అదీ వారం రోజుల్లో.

ఎలాగైతేనేం, ఆ డబ్బు కట్టేశాడు, అతికష్టం మీద.

ఒప్పుకున్నాక, తప్పదు మరి.

డబ్బు కట్టాక మూడు వారాలకు ఒకనాటి మధ్యాహ్నం పిడుగులాంటి వార్త తెలిసింది తరుణ్‌కి, ఫోన్ ద్వారా.

అది కూడా, తనలాగే దెబ్బతిన్న మరో సెల్ఫ్‌మేడ్ మ్యాన్ దగ్గర నుండి.

''హలో, తరుణ్ గారాండి. నేను సర్. మాడ్రన్ డయరీ యం.డి. మణిరత్నాన్ని. గుర్తుపట్టారనుకుంటాను'' అంది అవతలి గొంతు.

పూర్తిగా గుర్తు రాకున్నా, కర్టసీ కోసం 'ఊ' అన్నాడు.

''కొంప మునిగింది సార్. ఆరోజు డి.వీ. మేనర్‌లో మనకు సన్మానాలని, చట్టుబండలని ఆ దిక్కుమాలిన రిసార్ట్స్ వాళ్లు సన్మానం చేశారు గుర్తుందా. అసలు విషయమేమిటంటే, వాళ్ళు మనల్ని చక్కగా ట్రాప్ చేశారు. మన లేడీస్‌కి నెక్లెస్‌లు ఇచ్చి మాయచేసి, ఆ హాంగ్ ఓవర్‌లో మనచేత వెంచర్‌లో ప్లాట్లను కొనిపించారు. అది చాలదన్నట్టు ఊదరగొట్టి, రెండు లక్షలు చక్కగా కట్టించారు''

తరుణ్ విసుగ్గా ''అసలిదంతా మీరు ఎందుకు చెబుతున్నట్టు'' అన్నాడు, కాస్త కటువుగానే.

''కోప్పడకండి సార్. అసలు సంగతి వినండి. మా బావమరిది నిన్న గన్నవరం వెళ్లాడట పనిమీద. ఎలాగూ వెళ్లాంగదా అని, మనకు ఆ రిసార్ట్స్ వాళ్లు చెప్పిన సర్వే నంబరు బట్టి సైటు చూసివద్దాం అని వెతుక్కుంటూ వెళ్లాడట. తీరా చూస్తే, అది స్మశానమట.

అక్కడి కాటికాపరిని అడిగితే, అసలు ఆ పేరుగల రిసార్ట్స్ ఆ చుట్టుప్రక్కల లేనే లేవని చెప్పాడట. గత ఇరవై సంవత్సరాలుగా అతను ఆ ప్రాంతంలోనే వుంటున్నాడట. పైగా కనీసం ఆ సైట్ కూడా చూసుకోకుండా ప్లాట్ కొన్నందుకు సున్నితంగా మందలించి పంపాడట'' అంటూ అతని ధోరణిలో చెప్పుకుంటూ పోతున్నాడు మణిరత్నం.

అప్పటికే తరుణ్ మెదడు పనిచేయడం మానేసింది.

అక్షరాలా రెండు లక్షలు, వడ్డీకి తెచ్చిన డబ్బు.

అందుకు తోడు క్రెడిట్ కార్డ్ ద్వారా కట్టిన అడ్వాన్స్.

అంతా కుడితిలో పోసిన కునేగా సెంట్‌గా మారింది.

ఒక్క నిముషం తన్మయికి ఫోన్ చేసి చెప్పాలనిపించింది.

కానీ, అంతలోనే సెకండ్ థాట్.

అసలే తన్మయి అతి సెన్సిటివ్. పైగా హైలీ ఎమోషనల్.

అందుకే, తన బాధను తనకే పరిమితం చేసుకోవాలనుకున్నాడు.

కానీ, తనొక్కడే కాదు, ఇలా బలయ్యింది. తనతో పాటే ఇలా ఎందరో.

తనకు అర్థం కాని విషయమొక్కటే. ఎంతోమంది ఎడ్యుకేటెడ్ పర్సన్స్ ఎందుకు అంత గుడ్డిగా మోసపోతున్నారా, అన్నది అతని బాధ.

అందుకు కారణం...

బహుశా వారి అత్యాశ.

తేలికగా సంపాదించాలన్న తపన.

వారి ఈ బలహీనతల మీదే కొన్ని ఆర్గనైజేషన్స్ క్యాష్ చేసుకుంటున్నాయి.

బంపర్ డ్రాలు...

విదేశీ యాత్రలు...

డైమండ్ నెక్లెస్‌లు... ఇలా ఎన్నో, ఎన్నెన్నో.



## ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ....!

ప్రపంచంలోకెల్లా అతిపెద్ద కాంస్య విగ్రహం 'ది స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ'. న్యూయార్క్ హార్బర్‌కు రెండున్నర కి.మీల దూరంలో లిబర్టీ ద్వీపంలో ఈ విగ్రహం ఉంది. పూర్వం ఈ లిబర్టీ ద్వీపాన్ని 'లిబర్టీ ఎన్‌లైటింగ్ ది వరల్ట్' అనేవారు. ఈ విగ్రహం అమెరికాకు ముఖద్వారం. అమెరికా వచ్చేవారికి స్వాగతం చెబుతున్నట్లు ఉంటుంది. అమెరికాకు స్వాతంత్ర్యం వచ్చి వంద సంవత్సరాలైన సందర్భంలో 'ఫ్రాన్స్' దేశం అమెరికాకు బహుకరించిన కానుక ఈ లిబర్టీ విగ్రహం. ప్రసిద్ధ రాజవంశానికి చెందిన 'స్త్రీ' రోమన్‌ల కాలంనాటి వదులైన దుస్తులు ధరించి సప్త కిరణాల కిరీటం పెట్టుకొని కుడిచేతిలో స్వేచ్ఛా జ్యోతిని, ఎడమచేతిలో న్యాయగ్రంథం పట్టుకొని వుంటుంది. ఈ అమోఘమైన లోహ శిల్పాన్ని తయారుచేసిన మహాశిల్పి ఫ్రెంచ్‌పౌరుడైన 'పెడరిక్ అగస్తే బార్తోల్టీ' 1874లో ఆయన ఈ విగ్రహానికి రూపాన్నిచ్చాడు.

ఈ లిబర్టీ స్టాచ్యూకు అయిన ఖర్చంతా ఫ్రాన్స్ ప్రజలు స్వచ్ఛంద చందా వేసుకొన్నారు. ఈ విగ్రహం ప్రజాధనంతో నిర్మితమైనది. అక్టోబరు 28, 1886న అప్పటి అమెరికా అధ్యక్షుడు 'గ్రోవర్‌క్లిప్‌లాండ్' ఈ విగ్రహాన్ని జాతికి అంకితం చేశారు. అప్పటిలో దాని ఖరీదు 48 లక్షల రూపాయలు. ఈ విగ్రహం పై రాగిరేకులపై 'కాపర్ ఆక్సైడ్' పేరుకుపోయి విగ్రహం ఆకుపచ్చగా కనిపిస్తుంది.

151 అడుగుల ఎత్తు, 230 టన్నుల బరువు ఉన్న ఈ పెద్ద విగ్రహాన్ని 90 అడుగుల శిలా పీఠంపై నిలబెట్టారు.

'షికారుగా అమెరికావెళ్ళి ఈ విగ్రహాన్ని దర్శించండి...!'

– ప్రభాకర్‌దత్తు పోడూరి